## 13వ వార్డులో కెపి కల్పనారెడ్డి ఎన్నికల ప్రచారం



అగ్నిన్యూస్,గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కెపి నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి మంగళవారం గిద్దలూరు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 13వ వార్డులో ఆమె తన భర్త నాగార్జునరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఈమె వెంట ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అక్కయ్య పద్మావతి, స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

మార్చి :20 | బుధవారం | సంపుటి : 29 | సంచిక :59


# జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా అన్నాను, ఎంపీ గా చెవిరెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించండి -అన్నా చైతన్య







అగ్నిన్యూస్, పొదిలి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో, ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి,ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ఓబుల్ శెట్టి వారి వీధి, రామాలయం వీధి,తహశీల్దార్ వీధి ఏరియా లోని పలు వీదుల్లోని ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబుని,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే అన్నా తనయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వమని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు తోడుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న చేయూత, జగనన్న తోడు, వైఎస్సార్ ఆసరా వంటి మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలుపుతాయని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయుడుని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పొదిలి మండల, పట్టణ వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల కన్వినర్ లు, జెసియస్ ఇంచార్జి లు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, సచివాలయ కన్వినర్ లు, గృహ సారదులు తదితరులు పాల్గొన్నారు.

---

### సజ్జలను కలిసిన

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషిర్



అగ్నిన్యూస్, మార్కాపురం: రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలను చేపట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ని మంగళవారం సాయంత్రం తాడేపల్లి లోని వారి కార్యాలయంలో డాక్టర్ మీర్జా షంషీర్ అలీ భేగ్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాలు, ప్రత్యేకించి మైనారిటీల సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేస్తూన్న తదితర అంశాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి ప్రచారం చేయాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నూతన చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ భేగ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షంషిర్ అలీ భేగ్ వెంట అయన తనయుడు ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మీర్జా మసూద్ అహమ్మద్ కూడా పాల్గొన్నారు.

# డబ్బులకు దాసోహం అంటారా...

## 22 సంవత్సరాలుగా సేవచేసే నన్ను ఆదరిస్తారా - కందుల







అగ్నిన్యూస్, మార్కాపురం : వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కార్యకర్తలు అహరహం శ్రమించాలని టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి కోరారు. డబ్బులకు దాసోహం అంటారా, 22 సంవత్సరాలుగా సేవకునిగా ఉన్న నన్ను ఆదరిస్తారా అంటూ కార్యకర్తలనుద్దేశించి అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన ఉపన్యసించారు. కందుల మాట్లాడుతూ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు ఎదజల్లుతూ, ఎన్నికల్లో ఏదోలా గెలవాలనే విధంగా పనిచేస్తున్నారని, టీడీపీ నాయకులు నిఖార్సయిన సైనికుల్లా అలాంటి ద్రోహుల వలలో పడకుండా పార్టీని విజయతీరాలకు చేర్చాలన్నారు. బీజేపీతో జతకట్టి బలంగా ఉన్నామనే అక్కసుతో, ముస్లింలను టీడీపీకి దూరం చేసేందుకు బీజేపీని బూతంగా చూపిస్తున్నారని ఎద్దెవాచేశారు. ఇప్పటి వరకు బిజెపి చంక నాకిన వైకాపా నేతలు ఇపుడు ముస్లింలను భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఏర్పాటు అవుతుందని, ఉత్తుత్తిగా వైకాపా వాళ్ళు ఓపెన్ చేసిన వెలుగొండ ప్రాజెక్టును నిజంగా పూర్తిచేస్తామని, చెరువు కట్టను ట్యాంకు బండగా రూపుదిద్దుతానని, తర్లుపాడుకు డబుల్ రోడ్డు వేయిస్తానని హామి ఇచ్చారు. వచ్చే ఎన్నికలలో డబ్బు, దౌర్జన్యం ఒక పక్క, నమ్మకం, సేవ మరోపక్క యుద్దానికి సిద్ధం అవుతున్నాయని, మీరంతా సంసిద్దంగా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్యవిభాగం ప్రధానకార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, క్లస్టర్ మేనేజ్‌మెంట్ ఇన్చార్జి కందుల రామిరెడ్డి, నాయకులు మౌలాలి, కొప్పుల శ్రీను, పఠాన్ ఇబ్రహీం, ఖాన్, దొండపాటి వెంకటేశ్వర్లు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


---

## మైనర్ బాలికల మిస్సింగ్ మిస్టరీని చేదించిన పోలీసులు





అగ్ని న్యూస్, గిద్దలూరు: రాచర్ల మండలం రాచర్ల పారంకు చెందిన ఇద్దరు మైనర్ బాలికలు జనవరి 29వ తేదీన అదృశ్యమయ్యారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదులతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారికి మాయ మాటలు చెప్పి తీసుకు వెళ్లినట్లుగా గుర్తించారు. బాలికలను తమతో పాటు తీసుకువెళ్లిన ఇద్దరి యువకులపై కేసు నమోదు చేసి కోర్టుల ప్రవేశ పెట్టమని మార్కాపురం డిఎస్పి బాలసుందరావు వెల్లడించారు.విలేకరుల సమావేశంలో సిఐ దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణులంతా కేపీ వెంటే



అగ్నిన్యూస్, గిద్దలూరు : వచ్చే ఎన్నికలలో నాయి బ్రాహ్మణులంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతునిస్తామని సంఘం నాయకులు పేర్కొన్నారు. వారు మంగళవారం గిద్దలూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కెపి నాగార్జునరెడ్డిని కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో తమ సామాజిక వర్గం వారంతా సిఎం జగనన్నను మరోసారి సిఎంగా చేసేందుకు కృషిచేస్తామని హామి ఇచ్చారు. ఎమ్మెల్యేగా కెపి నాగార్జునరెడ్డిని, ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అనంతరం కెపి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన గిద్దలూరు,రాచర్ల,కొమరోలు మండలాల నాయి బ్రాహ్మణులతో ఆత్మీయసమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన అన్నారు. ఎన్నికల క్షేత్రంలో మీ అండదండలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెన్నా హనుమారెడ్డితో ఎంపిపి కోట్ల భేటీ



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర వైసిపి సెక్రెటరీ, యర్రగొండపాలెం నియోజక వర్గ పార్టీ పరిశీలకులు వెన్నా హనుమా రెడ్డి తో మంగళ వారం త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోట్ల సుబ్బా రెడ్డి మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు.ఈ సందర్భంగా త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి పై వెన్నా కోట్లను అడిగి తెలుసుకున్నారు.జిల్లాల్లో వైసిపికి పట్టుకొమ్మగా ఉన్న నియోజక వర్గాలలో యర్రగొండపాలెం ప్రధమ స్థానంలో వుందని, ఆ స్థానాన్ని అలాగే కొనసాగించాలని వెన్నా హనుమారెడ్డి కోరారు. గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ వచ్చే విధంగా కష్టపడి పనిచేసి ఎమ్మేల్యే అభ్యర్థి చంద్ర శేఖర్, ఎంపి అభ్యర్థి భాస్కర్ రెడ్డి లను గెలిపించాలని వెన్నా పేర్కొన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి లాంటి గొప్ప వ్యక్తి మనకు ఎంపి గా పోటీ చేయడం మన అదృష్టంగా భావించాలని, ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన నాయకులకు,కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు లభిస్తుందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ పార్టీ పరిశీలకులు వెన్నా హనుమా రెడ్డి భరోసా ఇచ్చారు.

# టీడీపీ కార్యకర్త మునయ్యను చంపటం దుర్మార్గం

అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని గడికోట పంచాయతీ పరమేశ్వర నగర్ టీడీపీ కార్యకర్త మునయ్యను గొడ్డలితో నరికి చంపటం దుర్మార్గమని గిద్దలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. వైసీపీ రాక్షస జాతికి చెందిన పార్టీ అని వైసీపీ చేస్తున్న హత్యా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తూ గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత బాబాయిని గొడ్డలితో చంపిన నాయకుల్ని, వైసీపీ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోతున్నారన్న అక్కసుతో వైసీపీ రాక్షస మూకలు నరమేధం సాగిస్తున్నాయని, గిద్దలూరు నియోజకవర్గం, గిద్దలూరు మండలం, గడికోట పంచాయతీ పరమేశ్వర నగర్ కు చెందిన టీడీపీ నాయకుడు పాముల మునయ్య హత్యను తీవ్రంగా ఖండించారు. మా టీడీపీ కార్యకర్తల పై దాడులు చేసినవారిని, హత్యలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, చిలకలూరిపేట ప్రజాగళం సభకు గ్రామం నుంచి పెద్ద ఎత్తున జనాన్ని తరలించాడన్న అక్కసుతో వైసీపీ రాక్షస మూకలు గొడ్డలితో మునయ్యను నరికి చంపారు అని అన్నారు.

గిద్దలూరు టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి






# తెదేపా నుండి భారీగా చేరికలు

## మనమంతా జగనన్న కుటుంబ సభ్యులమే – తాటి పర్తి చంద్ర శేఖర్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: కుల మతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రంలో సుభిక్ష పాలన అందిస్తున్న జగనన్న పాలనపై ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని ప్రస్తుతం జరుగుతున్న చేరికలు ప్రారంభం మాత్రమే అని ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో త్వరలోనే భారీ స్థాయిలో చేరికలు జరగనున్నాయని వైఎస్ఆర్సిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని కార్యాలయంలో మంగళవారం పుల్లలచెరువు మండలానికి చెందిన తెదేపానాయకులు రావూరి సుబ్బారావు పట్టణానికి చెందిన కొర్రపోలు సుందర్ ఆధ్వర్యంలో సుమారు 70 కుటుంబాలు వైఎస్ఆర్ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా తాటిపర్తి మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సుభిక్ష సంక్షేమ పాలన నచ్చి స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్న ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు జగనన్న కుటుంబ సభ్యులేన ని ప్రతి ఒక్కరికి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెదేపా అవకతవకలు ఉన్నా కూడా వాటిని మరుగున పెట్టి బ్రహ్మాండం బద్దలయ్యే రీతిలో చేరికలు చేపడుతున్నామంటూ నిత్యం వార్తలలోకి ఎక్కుతున్నారని ఇటువంటి విషపు ప్రచారాలు మానుకోవాలని ఆయన సూచించారు. గతంలో చిన్నపాటి అసంతృప్తులను వారిని ఇబ్బందులు పెడుతున్న వారిని ఫోన్లు చేసి మరి పిలిపించుకొని కండువాలు కప్పటం రాజకీయమా అంటూ ఆయన ప్రశ్నించారు. రాజకీయాలను హుందాతనంతో చేయాలని కానీ ఆ పార్టీలు లేవని ఆయన విమర్శించారు. సమన్యాయం జగనన్నతోనే సాధ్యమని నమ్మి ప్రతి ఒక్కరు పార్టీలో చేరడానికి ఇతర పార్టీల నుండి భారీగా చేరడానికి ఆసక్తిగా ఉన్నట్లు ఆయన తెలియజేశారు. నైతిక విలువలతో రాజకీయం చేయడం జగనన్న ద్వారానే నేర్చుకున్నానని నేను ఒక్కసారి గేట్లు ఎత్తితే ఆ పార్టీలో ప్రతి ఒక్కరు వైకాపాతీర్థం పుచ్చుకుంటారని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం కార్యకర్తలకు సైతం ఫోన్లు చేసి మరి తమ పార్టీలో చేరాలని కోరడం రాజకీయం అవుతుందా లేక మరొకటి అని ఆయన అన్నారు. జగనన్న అధికారం చేపట్టిన నాటినుండి ప్రజల కోసమే పని చేశారని అందుకే మరో మారు రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అనేది లేకుండా చూడడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైఎస్ఆర్సిపి చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం నేరుగా ప్రజల దరి చేరింది. కాబట్టే రాష్ట్రంలోని ప్రజలంతా వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి ఎదురుచూస్తున్నారన్నారు. వైఎస్సార్సీపీలో నాయకులకు కార్యకర్తలకు విలువ ఉంటుందని కానీ తెదేపాలో ఏ ఒక్కరికి విలువ ఉండదన్నారు. అందుకే వారు విలువ ఉన్న పార్టీలో చేరడానికి సిద్ధపడుతున్నట్లు పేర్కొన్నారు. చేరికలు చేర్చుకోవడం చేర్చుకున్న వారిని ఆదరించటం ప్రతి ఒక్కరికి సమన్యాయం కల్పించడం ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి తోనే సాధ్యమన్నారు. ప్రస్తుతం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా నిలబడతానని భరోసా కల్పిస్తానని ప్రతి ఒక్కరికి ప్రాధాన్య ఇస్తానని సమంత జగనన్న కుటుంబమే అంటూ ఆయన తెలిపారు. కానీ తెదేపాలో నాయకత్వంలో కొట్టవ చ్చినట్లుగా కనబడుతుంది అన్నారు. తుప్పు పట్టిన సైకిల్ తొక్కే సత్తా చంద్రబాబుకు లేదని నడిపే సత్తా లోకేష్ కు కూడా లేకపోవడంతో పరువు తెచ్చుకున్న నాయకుడిని తెచ్చుకున్నారని ఆయన సైతం తొక్క లేక మరొకరికి అప్పగించారని ఎద్దేవా చేశారు. జెండాలు పట్టుకోవడం చేతకాని మహా కూటమి రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేకూరుస్తుందని ఆయన అన్నారు. తాము చెప్పిందే చేస్తాం అంటూ జగనన్న మీకు మేలు చేకూరుతేనే ఆదరించాలని కోరడం శాసనసభ్యులు సైతం ఇంటి వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం రాజకీయ చరిత్రలో ఏ ఒక్కరికి సాధ్యం కాదన్నారు.ప్రజలకు న్యాయం చేశాడు కనుకనే ప్రజల వద్దకు వచ్చిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని చెబుతున్న పచ్చ పత్రికలకు మీడియాకు రాష్ట్రంలో అమలు చేసిన 17 మెడికల్ కాలేజీలు, చిన్నారుల భవిష్యత్తు కోసం 70 వేల కోట్ల రూపాయలతో పాఠశాలల పునరుద్ధరణ, 25 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం, రైతు భరోసా, పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఒకటేమిటి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గ విషయానికి వస్తే 1,40,000 మంది ఓటర్లు ఉంటే 1,67 వేల మందికి రాష్ట్ర ప్రభుత్వం ముందు చేసిన సంక్షేమ పథకాలను కులాలు పార్టీలకు అతీతంగా అందజేసి ధైర్యంగా ఓటు అడిగే సత్తా ఉన్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వం అన్నారు. రానున్న రోజులు మనమేనని మరో వారం రోజులలో నియోజకవర్గంలో వేల మంది చేరికలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెన్న హనుమారెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి,ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణబాయి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, నాయకులు జబీబుల్లా, సాబీర్ భాష ఇతరులు పాల్గొన్నారు.


## టిడిపి నుండి వైకాపాలో చేరికలు



అగ్ని న్యూస్,అర్థవీడు: మండలంలోని మొహిద్దిన్ పురం గ్రామ పర్యటనలో ఉన్న గిద్దలూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి అన్న మామ కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైసీపీ లో చేరారు. వైకాపా లో చేరిన వారిలో వేల్పుల సాయన్న, టీడీపీ నాయకులు మద్దా వెంకటరెడ్డి లు ఉన్నారు. ఈ సందర్భంగా ఉడుముల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. గిద్దలూరు నుండి ఎమ్మెల్యేగా కెపి నాగార్జునరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు దిగ్విజయంగా సాగాలంటే జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందని ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు.

### నేడు పట్టణంలో

# అన్నా ఎన్నికల ప్రచారం




అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు నేటి ఉదయం 7.00 గంటలకు మార్కాపురం పట్టణంలోని 13, 14 వ బ్లాక్ లలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు వైకాపా కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం కొండారెడ్డి కాలనిలోని కోహినూర్ రెస్టారెంట్ వద్ద నుండి ప్రారంభించి, ఆ వార్డులో పర్యటించిన అనంతరం 12 వ బ్లాక్ లోని పలు ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన నున్నారనీ కావున నియోజకవర్గ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, కో – ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఏ ఎం సి వైస్ చైర్మన్లు , ఏ ఎం సి డైరెక్టర్ లు, మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు,కో–ఆప్షన్ మెంబర్లు,పలు కార్పొరేషన్, డైరెక్టర్లు, సభ్యులు, రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు,మండల పార్టీ కన్వీనర్ లు,కమిటీ సభ్యులు,పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు,జే సి ఎస్ ఇంచార్జి లు, సచివాలయ కన్వీనర్ లు,సోషల్ మీడియా సభ్యులు, గృహ సారదులు, వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.


## టీడీపీలో చేరిన 40 కుటుంబాలు



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో రాచర్ల మండలం పాలకవీడు పంచాయతీ, ఓబుల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో రాచర్ల మండలంలో అశోక్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టిడిపిలో చేరిన సూరా బాలరంగారెడ్డి, మండ్ల కాశీ రావు బొంత ప్రభాకర్ సూరా రామచంద్రారెడ్డి, యనుముల రామిరెడ్డి, గంగుల పెద్దిరాజు, సూర రాఘవేంద్రారెడ్డి, ఎనుముల రమణారెడ్డి కొండ రాజశేఖర్ రెడ్డి, పందనబోయిన పెద్ద బాల రంగయ్య, బొగ్గు కాశిరావు, సూరా లక్ష్మిరెడ్డి, మండ్ల కాశీమురళీ, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో టీడీపీ కి భారీ షాక్

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం యర్రగొండపాలెం, పుల్లలచేరువు మండలాలకు చెందిన 50 టీడీపీ కుటుంబాలు టిడిపి ని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు వెన్నా హనుమా రెడ్డి లు పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఎక్స్‌సర్పంచ్ రావూరి సుబ్బారావు, కొర్రపాలు సుందర్, గోరంట్ల కనకారావు తమ అనుచరులతో కలిసి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో జగనన్న మరోసారి ముఖ్యమంత్రి రావడం ఖాయమని అన్నారు. రాష్ట్రం మొత్తం సంక్షేమ పథకాల అమలు సాధకుడు జగనన్నను మరోసారి సిఎం చేసేందుకు సిద్ధం అవుతున్నారని జోస్యం చెప్పారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని, మంచి మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.



## టీడీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం: టీడీపీ నేత సతీష్‌రెడ్డి



అగ్నిన్యూస్, మార్కాపురం : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆపార్టీ నాయకులు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి షడ్డకులు సతీష్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మండలంలోని దరిమడుగు గ్రామంలో టీడీపీ నాయకులతో ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జనసేన, బీజేపీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టంచేశారు. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డిని, ఒంగోలు ఎంపిగా మాగుంట రాఘవరెడ్డిని గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా గ్రామ నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో దరిమడుగు మాజీ సర్పంచ్, మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి రామాంజులరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొగ్గు శేఖరరెడ్డి, మాజీ ఎంపిటిసి బత్తుల వెంకటకృష్ణ, ముదిరెడ్డి అశోక్‌రెడ్డి, జార్జి కాలేజి రామాంజులరెడ్డి, మల్లికార్జునరెడ్డి, జవ్వాజి కృష్ణారెడ్డి, జనసేన నాయకులు దూదేకుల కాశీం, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల టీడీపీ సమావేశం

### మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి



అగ్నిన్యూస్, మార్కాపురం : మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ సమావేశం నేటి ఉదయం 10 గంటలకు మార్కాపురంలో నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి రామాంజులరెడ్డి తెలిపారు. పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలోని కందుల నారాయణరెడ్డి స్వగృహం వద్ద నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు, ప్రచారం గురించి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి దిశానిర్దేశం చేస్తారని, ముఖ్యనాయకులు, బూత్‌కమిటీల ఇన్చార్జిలు తప్పక ఈ సమావేశంలో పాల్గొనాలని జవ్వాజి కోరారు.





అగ్ని పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి.. 9441533080


Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)